ప్రజాశక్తి

గురువారం 30 నవంబర్ 2023   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రైతు గుండెల్లో తుపాను

కోతకు సిద్ధమైన వరికి ముప్పు

మిర్చి నాణ్యతపై ఆందోళన

పత్తి దిగుబడికి నష్టం జరిగే అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. గురువారం నాటికి అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉంది. శనివారం కల్లా తీవ్ర తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అల్పపీడనం కారణంగా గుంటూరు, పల్నాడు జిల్లాలో బుధవారం అక్కడక్కడ జల్లులు పడ్డాయి. శనివారం నుంచి సోమవారం వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. డెల్టాలో కోతలకు సిద్ధంగా ఉన్న వరి, కోసి నూర్పిడికి సిద్ధంగా ఉన్న వరిపనలు తడిసిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా పంటలు చేతికి వచ్చే న వం ɔ య ɔ ం లో నవంబరులో తుపాన్లు వచ్చి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో వరి కోతలకు సిద్ధంగా ఉండటంతో ఈసమయంలో తుపాను వస్తే ఎంతో కొంత నష్టం ఉంటుందంటున్నారు.

పత్తి రెండో విడత తీయడానికి సిద్ధంగా ఉంది. మిర్చి పైరు తొలి విడత పూత, కాయ దశలో ఉంది. వాయుగుండం ప్రభావంతో ఆకాశం మేఘావృత్తమై జల్లులు పడుతుండటంతో చేతికి అంది వచ్చిన పంట నీటి పాలు అవుతుందోమోనన్న భయం రైతులను వెంటాడుతోంది. తెనాలి, పొన్నూరు, మంగళగిరి, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో జులైలో సాగు చేసిన రైతులు వరి కోతలు క్రమంగా ఊపందుకుంటున్నాయి. కొంత మంది రైతులు కోసి పనలపై ఉంచారు. రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగితే ఇబ్బంది ఉంటుందని చెబుతున్నారు. ప్రధానంగా తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు తెగుళ్ల సమస్య పెరగనుంది. ఇప్పటికే వరిలో తెల్లదోమ ప్రభావం ఎక్కువగా ఉంది. పత్తిలో చీడపీడల ప్రభావం పెరిగితే మరింత నష్టం వుంటుందని భావిస్తున్నారు. మిర్చి పైరుకు కూడా తెగుళ్ల ప్రభావం పెరగవచ్చుననే ఆందోళన నెలకొంది.

వర్షాభావం వల్ల ఈఏడాది ఖరీఫ్ సాగులో బాగా జాప్యం జరిగింది. రెండు లక్షల ఎకరాల్లో సాగుచేసిన మిర్చి పైరు ఆలస్యం కావడం వల్ల ఈఏడాది దిగుబడి తగ్గుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే మొదటి విడత ▶ 2లో

కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఇతర నాయకులు

పేదల ఇళ్లకు పట్టాలివ్వాలి

- హైలెవల్ ఛానల్ పూర్తవ్వక 25 వేల ఎకరాలకు నీటి కొరత
- మంగళగిరి నియోజకవర్గంలో సమస్యలపై కలెక్టర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-గుంటూరు

మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలు ఎదుదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రతినిధుల బృందం బుధవారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఇటీవల మంగళగిరి నియోజకవర్గంలో సిపిఎం పాదయాత్ర సందర్భంగా వచ్చిన ప్రధాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో గత 50 ఏళ్ల నుండి కమ్యూనిస్టుల పోరాటాల ద్వారా పేదలు ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివశిస్తున్నారని, సుమారు 20 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. తాడేపల్లి పట్టణం సుదరయ్య నగర్, కృష్ణనగర్ ప్రాంతాల్లో, మంగళగిరి పట్టణంలోని కొండ చుట్టువున్న ప్రాంతం, రత్నాల చెరువు తదితర ప్రాంతాల్లో, ఆత్మకూరు నిమ్మగడ్డ ▶ 2లో

మూడేళ్ల చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

మెదుడులో దాదాపు 4.44 అంగుళాల కణితిని తొలగించిన అమెరికన్ ఆంకాలజీ వైద్యులు

ప్రజాశక్తి-తెనాలి

మూడేళ్ల చిన్నారికి అమెరికన్ ఆంకాలజీ వైద్యులు అరుదైన ఆపరేషన్ చేశారు. అత్యాధునిక శస్త్రచికిత్స విధానంతో గుంటూరు జిజిహెచ్‌లో మంగళవారం మెదడులో ఉన్న దాదాపు ఐదంగుళాల కణితిని తొలగించారు. శస్త్ర చికిత్స విజయవంతంపై అమెరికన్ ఆంకాలజి ఇనిస్టిట్యూట్ కన్సల్టెంట్ రేడియాలజి ఆంకాలజిస్ట్ డాక్టర్ కె.సుధాకర్, రీజినల్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి.

గుంటూరుకు చెందిన చిన్నారి తరచుగా వాంతులు, తలనొప్పితో బాధపడుతోంది. ఆమెకు ఎమ్మారై స్కానింగ్, ఇతర వైద్య పరీక్షల ద్వారా మెడడులో 4.44 అంగుళాల కణితి ▶ 2లో

సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్టార్ ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీసు ఆఫీసర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమన్నారు. సెక్టార్ అధికారులు నిర్వహించాల్సిన విధులకు సంబంధించి భారత ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌ను క్షుణ్ణంగా చదివి ఆ మేరకు విధులు నిర్వహించాల్సి వుంటుందని చెప్పారు. ఒక్కొక్క సెక్టార్ ఆఫీసర్ పరిధిలో 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లు ఉంటాయని, వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో ప్రజలకు ఎలాంటి ▶ 2లో

శ్రద్ధాంజలి

జననం: 07-07-1940

మరణం: 16-11-2023

కీ॥శే॥ శ్రీ బుర్రముక్కు అంజిరెడ్డి గారు
కొత్తూరు తాడేపల్లి

మా హృదయఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ రూపం, మీ జ్ఞాపకాలు మాకు ఎప్పటికీ పదిలమే. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

భార్య: అన్నపూర్ణ (లేటు)

కుమారుడు
బుర్రముక్కు రామమోహన్‌రెడ్డి

తమ్ముళ్ళు
పరశురామిరెడ్డి - ముత్తారెడ్డి
వెంకట్రామిరెడ్డి, కెనడా

చెల్లెళ్లు - బావలు
బత్తుల అంజమ్మ- అంజిరెడ్డి
తుమ్మూరి చిన్నాదేవి - కృపాల్‌రెడ్డి

పెద్దకర్మ: 30-11-2023 గురువారం తాడేపల్లి (కొత్తూరు), గుంటూరుజిల్లాలోని మా స్వగృహమునందు జరుపబడును. సెల్: 8985110946

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

ప్రభుత్వానికి అండగా నిలవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సంక్షేమమే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కోరారు. రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలి కార్యక్రమంపై బుధవారం నందుల పేటలోని రెండవ వార్డ్ సచివాలయంలో, చంద్రబాబు నాయుడు కాలనీలోని 23వ వార్డు రెండవ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వార్డులో ఇప్పటివరకు రూ.27.82 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, నందుల పేట రెండవ వార్డు సచివాలయం పరిధిలో రూ.14 కోట్ల అభివృద్ధి, సంక్షేమం అమలు చేశామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ టి.రాధిక, వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం.శేషాచలం, టి.శ్రీనివాసరావు, దుబాయ్ బాబు, ఎస్.రఘురామిరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల బోర్డులను ఎమ్మెల్యే, నాయకులు పరిశీలించారు.

సర్వమత సమ్మేళనంతో గ్యార్మీ పండుగ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :సర్వమత సమ్మేళ నంతో గ్యార్మి పండుగను నిర్వహిం చడం ముదావ హమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీలో బుధవారం నిర్వహించిన హజరత్ మాబు సుభాని గ్యార్మీ పండుగలో ఆయన ముఖ్య అతిగా పాల్గొన్నారు. డాక్టర్ కె.శివశంకర్, షేక్ కరీముల్లా, షేక్ నాగూర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా గ్యార్మీ పండగను నిర్వహించుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మొహమ్మద్ ఖుద్దుస్, కె.కోటేశ్వరరావు, ఫణిదపు దుర్గప్రసాద్, షేక్ నాజర్, కె.వేణు వర్ధన్, సిహెచ్. శివశం కర్రాజు, కె.శ్రీనివాస రావు, వి.రాజేష్, డి.మంగయ్య, షేక్ జానీ, జి.ప్రదీప్ పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

జానపద కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-తెనాలి :అంతరించిపోతున్న జానపద కళారూపాలను ప్రభుత్వ పరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజా నాట్యమండలి తీర్మానించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు చెప్పారు. స్థానిక గాంధీనగర్‌లోని ఇస్కస్ కార్యా లయంలో ఎపి ప్రజానాట్యమండలి తెనాలి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బొల్లిముంత శివరామకృష్ణ జయంతుత్సవాల్లో రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి నియోజకవర్గ అధ్యక్షులు ఎం.మాణిక్యాలరావు అధ్యక్షతన జరిగిన సభలో తొలుత శివరామకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. రామారావు మాట్లాడుతూ శివరామకృష్ణ స్మారకంగా జానపద కళాకారుల సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జానపద కళాకారులు వారి అనుభవాలను పంచు కున్నారు.

తెలంగాణ సరిహద్దులకు అదనపు బలగాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలంగాణ ఎన్నికల నిమిత్తం రాష్ట్ర పోలీసు హెడ్ క్వార్టర్స్ నుంచి వచ్చిన పోలీసు బలగాలు బుధవారం రాత్రి పల్నాడు జిల్లా సరిహద్దుకు వెళ్లాయి. తెలంగాణలో అవసరమైన మేరకు తగిన సాయం అందించేందుకు వీలుగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో బస చేసిన 900మంది అదనపు పోలీసు బలగాలు నాగార్జునసాగర్, పొందుగల ప్రాంతాలకు వెళ్లాయని అధికారులు తెలిపారు. సరిహద్దుల్లో తెలంగాణాయేతరులను రానివ్వకుండా, సరిహద్దు ప్రాంతంలో ఎటువంటి శాంతిభద్రతల సమస్య రాకుండా ఉండేందుకు అదనపు బలగాలు పంపాలని తెలంగాణ ఎన్నికల కమిషన్ రాష్ట్ర అధికారులను కోరింది. ఈమేరకు మంగళగిరి నుంచి వచ్చిన అదనపు బలగాలను మిర్యాలగూడ ప్రాంతాలకు వెళ్లాయి.

బాస్కెట్‌బాల్ జాయతీయ స్థాయి పోటీలకు వాగ్దేవి విద్యార్థినులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : తమ కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నామని వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు అన్నారు. తమ విద్యార్థినులు పలువురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 24, 25, 26 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు తమ కాలేజీ విద్యార్థినులు ప్రాతినిధ్యం వహించారని చెప్పారు. ఈ పోటీల్లో అండర్-19 విభాగంలో చిలక సింధూర, అండర్-17 విభాగంలో షేక్ దిల్ అఫ్రోజ్, కుంచాల

నందిని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని చెప్పారు. వచ్చే ఏడాది జనవరిలో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లోనూ వీరు రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, కాలేజీ డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, ఇస్కేపల్లి కృష్ణారావు, పివి అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు ఉన్నారు.

మూడేళ్ల చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దానికి అమెరికన్ ఆంకాలజి ఇనిస్టిట్యూట్ కన్సల్టెంట్ రేడియాలజి ఆంకాలజిస్ట్ డాక్టర్ కె.సుధాకర్ 'అనాప్లాస్టిక్ అపెండిమోమో'గా గుర్తించారు. దానికి శస్త్రచికిత్స అనివార్యంగా భావించి ఏర్పాట్లు చేశారు. డాక్టర్ కె.సుధాకర్ బృందంతోపాటు, డాక్టర్ సాయిబాబు అనస్థీషియా సహకారంతో శస్త్రచికిత్స నిర్వహించి, కణితిని తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ హాల్సియోన్ లీనియర్ యాక్సలరేటర్ అద్యాధునిక చికిత్స విదానంలో కణితిని తొలగించామన్నారు. ఆ కణితి మనిషిలోని కేంద్ర నాడీ వ్యవస్థ కణాలపై పనిచేస్తుందని, ఫలితంగా మెదడుతోపాటు వెన్నుపాము కూడా ప్రమాదంలో పడుతుందని వివరించారు. ఈ శస్త్రచికిత్స ద్వారా క్లిష్టమైన అవయవాలు రేడియేషన్ ప్రభావానికి గురికావడాన్ని తగ్గించి, మెరుగైన ఆరోగ్యాన్ని అందించటం జరుగుతుందన్నారు. రీజినల్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికన్ ఆంకాలజి ఇనిస్టిట్యూట్‌లో అసాధారణమైన రీతిలో చికిత్సను అందించటానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన వైద్య బృందంపై ఆధారపడుతున్నట్లు చెప్పారు. చిన్నారికి సవాలుతో కూడిన శస్త్రచికిత్సను నిర్వహించి విజయం సాధించామన్నారు. ఈ సందర్భంగా ఆయన వైద్యబృందాన్ని అభినందించారు. కేన్సర్ సంబంధిత వ్యాధుల బాధితులు ఎవరైనా అమెరికన్ ఆంకాలజి ఇనిస్టిట్యూట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

అసౌకర్యాలూ లేకుండా ఓటింగ్ వేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. వారి పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌ను తప్పక భౌతికంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సెక్టార్ పరిధిలోని బిఎల్‌ఓలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అవసరమైన ఏర్పాట్లను చేపట్టాల్సి ఉంటుందన్నారు. వాలంటీర్ల సేవలు నిషిద్ధమని స్పష్టం చేశారు. సెక్టార్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి ఎన్నికల విధుల్లో చాలా అప్రమత్తంగా వుండి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా బాధ్యతలు నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర, సెక్టార్ అధికారులు చేయాల్సినవి, చేయకూడని అంశాలపై పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత్ వివరించారు. కార్యక్రమంలో జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ , అడిషనల్ ఎస్పీ సుప్రజ, డీఆర్‌ఓ కె.చంద్రశేఖరరావు, డీఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, వెంకటశివరామిరెడ్డి, ఆర్డీఓ పి.శ్రీఖర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రభాకరరెడ్డి, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు , నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లకు పట్టాలివ్వాలి

రామ్మోహనరావు నగర్, వైసిపి కాలని, కాజ గ్రామంలోని పుల్లయ్య నగర్, తాడేపల్లి రూరల్ మండలంలోని వడ్డేశ్వరం, రాజధాని ప్రాంతంలోని ఉండవల్లి, పెనుమాక, ఎర్రబాలెం, నిడమర్రు గ్రామాల్లో వేలాది మంది పేదలు ఇళ్లేసుకుని నివాసముంటున్నారని, వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. నిర్మాణాలు పెరుగుతున్న నేపథ్యంలో తాడేపల్లి-మంగళగిరి కార్పోరేషన్ పరిధిలో ప్రణాళికా బద్ధమైన డ్రెయినేజీ వ్యవస్థ అవసరమని చెప్పారు. ఎస్సీ కాలనీలకు శ్మశానాల సమస్య తీవ్రంగా ఉందని, ఆత్మకూరు, చిర్రావూరు తదితర గ్రామాలలో శ్మశాన స్థలాల్లేక ఇబ్బందులున ఎదుర్కొంటున్నారని, సత్వరమే శ్మశాన స్థలాలు కేటాయించాలని కోరారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని బాగు చేయించాలని కోరారు. పెదకాకాని సుందరయ్య నగర్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. 2007 నుండి పేదలు అసైన్డ్ భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్నారని, గతంలో అనేక సార్లు దశల వారీగా ఆందోళన చేసినా ఇళ్ల పట్టాలివ్వలేదని గుర్తు చేశారు.

మాస్టిన్ సామాజిక తరగతుల వారికి కుల ధ్రువపత్రాల మంజూరులో జాప్యం జరుగుతోందని, వెంటనే వచ్చేచట్లు చూడాలని కోరారు. పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌కు నిధులు కేటాయించి, పూర్తి చేయాలని, 80 శాతం పూర్తయినా ప్రభుత్వం వినియోగంలోకి తీసుకరాలేక పోయిందని, ఫలితంగా 25 వేల ఎకరాలకు నీటి కొరత ఏర్పడుతోందని చెప్పారు. నియోజకవర్గంలో పిడబ్ల్యూడి కట్టలపై ఇళ్లేసుకుని నివాసముంటున్న పేదలకు అక్కడే ఇళ్ల పట్టాలివ్వాలని, లేదా ప్రత్యామ్నాయ స్థలాలు చూపి ఇళ్ల నిర్మాణం చేసిన తరువాతే నోటీసులివ్వాలని కోరారు. వీటిపై కలెక్టర్ స్పందిస్తూ అభ్యంతరం లేని భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రణాళికాబద్ధమైన డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామని, తమ పరిధిలోని సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని చెప్పారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు ఇ.అప్పారావు, ఎస్ఎస్.చెంగయ్య, జె.వి.రాఘవులు, జె.బాలరాజు, కరుణాకర్, బర్నబాసు, వి.వెంకటేశ్వరరావు, బి.కోటేశ్వరి, బి.శ్రీనివాసరావు, కె.అజయ్‌కుమార్, బి.లక్ష్మణరావు, కె.నాగేశ్వరరావు, ఎన్.శివాజి, ఎం.భాగ్యరాజు, దుర్గారావు ఉన్నారు.

రైతు గుండెల్లో తుపాను

(మొదటి పేజీ తరువాయి)

కోతలకు సిద్ధంగా ఉండాల్సి ఉండగా పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాల్లో ఇంకా పచ్చికాయలే కన్పిస్తున్నాయి. కాయలుపండి కోతలు కోసిన తరువాత ఆరబెట్టుకోవడానికి ఇంకా నెల రోజులు పట్టే అవకాశం ఉంది. ఈ పరిస్థితులు వర్షం కురిస్తే కాయ నాణ్యత తగ్గుతుందని చెబుతున్నారు. వర్షాల ప్రభావం తక్కువగా ఉన్నా చలి గాలులు పెరిగాయి.

తగ్గిన విద్యుత్ వినియోగం

కొన్ని రోజులుగా జిల్లాలో చలిగాలులు పెరిగాయి. పగటి సమయంలో కూడా ఆకాశం మేఘావృతమై ఉంటోంది. దీంతో చలి తీవ్రత వల్ల విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గింది. పగటి కంటే రాత్రి వేళ వినియోగం తగ్గినట్టు అధికారులు తెలిపారు. తాజాగా అల్పపీడనం ప్రభావంతో చలిగాలులు వీస్తుండటంతో వృద్ధులు, చిన్నారులు వణికిపోతున్నారు. చలి తీవ్రత పెరగడం వల్ల ఎసిల వినియోగం తగ్గింది. రగ్గులు, మఫర్లు, స్వెట్టర్లు వినియోగం పెరిగింది.

కేక్‌ను కట్ చేస్తున్న సత్యం, శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

వైసిపి యువనేత మురుగుడు సత్యం పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

వైసిపి నాయకులు గోవర్ధన్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆ పార్టీ యువ నాయకులు మురుగుడు సత్యం పుట్టిన రోజు వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను సత్యం కట్ చేశారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు వేణు, పూర్ణయ్య, లక్ష్మీనారాయణ, ఫణి, కామేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, వీరాంజనేయులు, శంకర్, కోటేశ్వర రావు, నాయకులు జూట్రు ఏడుకొండలు, పందేటి సాంబశివరావు, దుంపల సోములు పాల్గొన్నారు. కాగా చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో సత్యం పుట్టిన రోజు సందర్భంగా మురుగుడు రాజేష్, కౌతరపు శివ, చింతక్రింది సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్

వచ్చే ఎన్నికల్లో చింతలపూడి శ్రీనివాసరావు పోటీ

డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సమస్యలకు కేరాఫ్‌గా సుందరయ్య కాలనీ ఉందని పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. పిడుగురాళ్ల శివారులోని సుందరయ్య కాలనీలో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 'మీ కోసం మీ చింతలపూడి' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ కాలనీ అంతా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాల్వలు, మరుగుదొడ్లు లేవని, విద్యుత్ సౌకర్యం లేదని, ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని, అంగన్వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, నీటి సౌకర్యం లేదని, పైపులైను లేదని, తదితర సమస్యలను కాలనీ వాసులు తెలియజేశారు. డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చింతలపూడి శ్రీనివాసరావు పోటీ చేయబోతున్నారని, గెలిచిన అనంతరం సుందరయ్య కాలనీలోని ప్రతివీధికి రోడ్లు, లైట్లు, సైడు కాల్వలు, 10వ తరగతి వరకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉచిత విద్య, మహిళలకు కాలనీలో కుటీర పరిశ్రమను ఏర్పాటుచేసి ఉపాధి అవకాశం కల్పిస్తామని అన్నారు. కాలనీ వాసులకు రూ.10 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఇచ్చిన హామీలు అమలులో భాగంగా రూ.100 స్టాంప్ పేపర్‌ను స్థానికులకు అందించారు. మహిళలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సాయం ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆటల పేరుతో నిత్యావసర సరుకులను అందించారు.

రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున ఆప్ నాయకులు డాక్టరు తాతా సేవాకుమార్, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు ఆర్.భాస్కరరావు, సిపియం నాయకులు వై.కృష్ణకాంత్, కాంగ్రెస్ నాయకులు బిళ్లా సునీల్, టిడిపి నాయకులు తెనాలి శ్రావణ కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి రాజకీయపార్టీలు తెలిపిన అభ్యంతరాలను పూర్తి స్థాయిలో సంబంధిత ఈఆర్వో విచారించి తీసుకున్న చర్యలను వివరించటం జరుగుతుందన్నారు. ఏఈఆర్వోలు రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపిన అంశాలను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు విచారించి వారంలోపు నివేదికను ఈఆర్వో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

స్థాయిలో జరిగే సమావేశంలోను, జిల్లా స్థాయిలో సమావేశంలో సంబంధిత రాజకీయపార్టీల ప్రతినిధులకు అందించాలన్నారు.సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, జిఎంసి అదనపుకమిషనర్ కె.లక్ష్మీశివ జ్యోతి, డీఆర్డీఏ పీడీ హరిహరనాధ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు పెరిగాయి

టిడిపి దళిత శంఖారావం సభలో నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి పాలనలో దళితులపై దాడులు పెరిగాయని మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు తెలిపారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఉమ్మడి గుంటూరు జిల్లా దళిత శంఖారావం సమావేశం జరిగింది. నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ వైసిపి నాలుగున్నర ఏళ్ల కాలంలో కాలంలో దళితుల హక్కులు కాలరాసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. దళితుల అణచివేతకు, దగాకు మొదటి అడుగు వేసింది వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. దళితులపై దాడులు, శిరోముండనాలు, మూత్రం పోయడం, హత్యలు చేయడం వైసీపీ నేతల హక్కులుగా మారిపోయాయన్నారు. దళితులకు 27పథకాలు టీడీపీ అమలు చేస్తే... వైసీపీ అధినేత 27పథకాలను తుంగలో తొక్కి దళితులను సర్వనాశనం చేశారని అన్నారు. టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్ రాజు మాట్లాడుతూ దాడులు, హత్యలు, మానభంగాలు, అక్రమ కేసులు పెరిగాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 37మంది దళిత మహిళలు, బాలికలు, యువతులపై మానభంగలు చేస్తే ఏమి చేయలేని స్థితిలో దళితులు ఉండటం సిగ్గుచేటన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దళితుల ముఖ్యమైన ఆయుధాలు విద్యా, శ్రమ ఈ రెండింటిని రద్దుచేశారన్నారు. దళితుల ఓట్లతో గెలిచి దళితులను అణగదొక్కడానికి, నాశనం చేయడానికి నాలుగున్నర ఏళ్లుగా కుటిల రాజకీయాలకు తెర తీశారన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దళితుల శంఖారావం పేరుతో దళిత సంఘాలు ోరాటం చేస్తున్నారంటే రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించాలన్నారు. టిడిపినాయకులు బి.రామాంజనేయులు, కోవెలమూడి రవీంద్ర, నశీర్ అహ్మద్, పాతర్ల రమేష్, మానుకొండ శివప్రసాద్, మద్దిరాల ఇమ్మానుయేల్, కూచిపూడి విజయ, నిమ్మల శేషయ్య, కోడూరి అఖిల్, గుడిమెట్ల దయారత్నం, బొల్లెద్దుల సుశీలరావు, దాసరి రమణ, దొప్పలపూడి జ్యోతిబసు, దాసరి కోటేశ్వరరావు, వేమూరి మైనర్ బాబు, సౌపాటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం రక్తనిధిలో కారుణ్య సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్, రాయల్ కాప్స్ చైర్మన్ బోళ్ల దేవి నాయుడు వివాహ రోజు పురస్కరించుకుని ఆమె రక్త దానం చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి అనేక మంది పేద ప్రజలు వస్తుంటారని అలాంటి వారి కోసం రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆ యన సూచించారు.

చిన్నారులకు కొనసాగుతున్న చికిత్స

ఇటీవల వినుకొండ లో కరెంటు హై టెన్షన్ వైర్ తగిలి తీవ్ర గాయాలకు గురైన ముగ్గురు చిన్నారులకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. జన సేన జిల్లా అధ్యక్షుడు గాదె వెనకటేశ్వర రావు ఆధ్వర్యంలో గాయపడి చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25 వేలు ఆర్ధిక సహాయం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 15 రోజుల క్రితం గాయాలకు గురైన ముగ్గురు చిన్నారులు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తల్లితండ్రులు తీసుకుని వచ్చారని అయన చెప్పారు. గాయాడిన ముగ్గురిని ప్రతి రోజు వైద్య సేవలు అందించి చిన్నారులు కోలుకునే విధంగా కృషి చేసినట్లు అయన చెప్పారు. ప్రతిరోజూ వారికి పౌష్టికాహారం గుడ్లు, పాలు కూడా అందించామన్నారు. చిన్నారుల కుటుంబ సభ్యులకు దాతలు ముందుకు వచ్చి ఆర్ధిక సహాయం చేయడం అభినందనీయమని అయన చెప్పారు.

NOTICE
IN THE COURT OF THE 2ND ADDL. DIST . JUDGE:: GUNTUR
I.A.NO:335/2023 IN OS NO:350/2015

Between:
Challa Srinu ...Petitioner/Plaintiff
And
Polavarapu Venkateswara Rao
… Respondent/Defendant

To.
Polavarapu Venkateswara Rao,
S/o.Pattaiah, R/o.Vaddavalli, Sattenapalli,
Guntur Dist., Presently Palnadu Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.లో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు/సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:07-12-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:07-12-2023

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
రవీంద్రనగర్, గుంటూరు.

శ్మశానంలో పిచ్చిమొక్కలను తొలగించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ఐదో వార్డు అంబేద్కర్ కాలనీ (యానాదుల కాలనీ)లో క్రైస్తవ సమాధుల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి టి.వెంకటయ్య, సీనియర్ నాయకులు ఎం.డాంగే బుధవారం ఐదో వార్డు సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. సమాధుల్లో పెద్దఎత్తున పెరిగిన పిచ్చిమొక్కల వల్ల విషసర్పాలు చేరి సమాధి కార్యక్రమాలు చేయాలంటే సంబంధిత వ్యక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవేరజేస్ కార్పొరేషన్ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
నరసరావుపేట డిపో ఫోన్ నెం. 9849990288, 8341147716

అద్దెకు షాపులు కావలెను

పల్నాడుజిల్లాలోని నరసరావుపేట ఎ.పి.యస్.బి.సి.ఎల్, ఐ.యం.ఎల్. డిపో, పరిధిలో గల క్రింద తెలపబడిన ప్రదేశములో ఎ.పి.యస్.బి.సి.ఎల్ మద్యం రిటైల్ ఔట్‌లెట్లు నెలకొల్పుటకు షాపులు అద్దెకు కావలెను. దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరముల కొరకు ఎ.పి.యస్.బి.సి.ఎల్, ఐ.యం.ఎల్., డిపో నరసరావుపేట నందు సమాచారం పొందగలరు. మీ యొక్క అద్దె కొటేషన్లను ది. 29-11-2023వ తేదీ ఉదయం 10-30 గం.ల నుండి ది. 06-12-2023వ తేదీ సాయంత్రం 05-00 గం.లలోపు ఎ.పి.యస్.బి.సి.ఎల్, ఐ.యం.ఎల్ డిపో, నరసరావుపేట కార్యాలయం నందు సమర్పించవలసినదిగా తెలపడమైనది.

అద్దెకు షాపులు కావలసిన ప్రదేశములు :

వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో : 02 షాపులు (07286 & 07280)

ఏ విధమైన కారణము తెలపకుండా అద్దె కొటేషన్ రద్దు మరియు వాయిదా వేసే అధికారం డిపో మేనేజరు, ఐ.యం.ఎల్ డిపో, నరసరావుపేట వారికి కలదు.

సం/- బి.వెంకటేశ్వర్లు, డిపో మేనేజర్,
ఎ.పి.యస్.బి.సి.ఎల్, ఐ.యం.ఎల్. డిపో,
నరసరావుపేట.

అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

వార్షిక తనిఖీలో భాగంగా తెనాలి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి.జనార్ధన రావు బుధవారం పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు . పోలీస్ స్టేషన్ సిబ్బందికి డ్రిల్ నిర్వహించి ,స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సూచనలు చేశారు. పెండింగులో కేసులు దర్యాప్తులో పురోగతి కోసం మార్గదర్శకాలు ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అర్బన్ ఎస్ఐ షేక్ హసీం, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలు భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలోని సబ్ జైలు భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి హోం శాఖ కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా బుధవారం శంకుస్థాపన చేశారు. రూ 3.30 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న భవన సముదాయ శంకుస్థాపన కార్యక్రమంలో గుంటూరు రేంజ్ డిఐజి వరప్రసాద్, డీఎస్పీ బి జనార్ధన్ రావు, సబ్ జైలు సూపరింటెండెంట్ వీరేంద్ర ప్రసాద్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న హోం శాఖ కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా

చీటింగ్ కేసులో ఇద్దరికి జైలు, జరిమాన

ప్రజాశక్తి - తెనాలి

చిట్టీల పేరుతో మోసం చేసిన కేసులో ఇరువురు నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు జిల్లా జడ్జి పార్ధసారధి బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పట్టణంలోని చినరావూరు తోటకు చెందిన సయ్యద్ ఇబ్రహీం, షర్మిల అనధికారికంగా చిట్టీల వ్యాపారం నిర్వహించేవారు. కొంతకాలంగా ప్రజలను నమ్మించిన ఇరువురు, 2016లో దాదాపు 30 మందికి పైబడి మదుపరులను మోసగించి రూ.17.88 లక్షల చిట్టిల సొమ్ముతో ఉడాయించారు. బాధితులు పట్టణ వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించడంతో అప్పటి ఎస్సై కాటూరి వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. గుంటూరు పిడిజె కోర్టులో హియరింగ్ అనంతరం నిందితులైన సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ షర్మిలకు ఒక్కొక్కరికి నాలుగు సంవత్సరాల జైలు, రూ.50 వేల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి పార్ధసారధి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున సుల్తాన్ సిరాజుద్దీన్ వాదించారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని దేచవరం గ్రామంలో మణికంఠ పెస్టిసైడ్స్ పురుగుమందుల దుకాణంలో సెప్టెంబర్ 7 న చోరీ జరిగింది. పురుగుమందుల దుకాణంలోని క్రెడిట్ కార్డులు చెక్కులు, ప్రామిసరి నోట్లను గ్రామంలోని స్మశానం వద్ద తగలబెట్టారు. నిందితులు దొండేటి వెంకటరెడ్డి, మున్నంగి కిషోర్ రెడ్డి, ఇర్ల దుర్గాప్రసాద్‌లను దేచవరం గ్రామంలో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. వారి వద్ద నుండి రూ.లక్షా 20వేలు నగదు స్వాధీనం చేసుకుని, వారిని బుధవారం రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. చోరీ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన ఎఎస్ఐ వి కోటేశ్వరరావు, కానిస్టేబుల్ పి సురేష్, ఎం అశోక్ , ఎస్ పార్ధసారథి, ఎస్.కె సుభాని, కే జ్ఞానయ్య, డి చెన్నకేశవులను సత్తెనపల్లి డి.ఎస్.పి ఆదినారాయణ, రూరల్ సీఐ ప్రేమయ్య అభినందించారు.

పాత కక్షల నేపథ్యంలో కత్తిపోట్లు

ప్రజాశక్తి- దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని బోసు బొమ్మ సెంటర్లో మంగళవారం రాత్రి జరిగిన కత్తిపోట్ల సంఘటన గ్రామంలో కలకలం రేపింది. స్థానిక చెన్నకేశవ నగర్ కు చెందిన కంచర్ల బాజీ పై ఇదే గ్రామానికి చెందిన కోగంటి బెనర్జీ పాత కక్షల నేపథ్యంలో కత్తితో దాడి చేయగా అతనికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రుడు తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఇన్చార్జి ఎస్ఐ ఎం నాంచారయ్య ఆధ్వర్యంలో ఏఎస్ఐ అబ్దుల్ సత్తార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఇటువంటి సంఘటన గతంలో ఎన్నడు జరగలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కె.షమీ అన్నారు. పట్టణంలోని శ్రీ బాబా గురుదేవ్ డిగ్రీ కాలేజ్‌లో బుధవారం నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ నాయక్, కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాబకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు కోసం దరఖాస్తు, మార్పులు చేర్పులు, ఓటు హక్కు వినియోగంపై స్థానిక ఎస్‌కెబిఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8లపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ జి.జోసఫ్‌కుమార్ వివరించారు. మున్సిపల్ కమిషనర్ రమణబాబు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - మాచర్ల : పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి ఎన్.శారద బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, భరణం, గృహహింస, బ్యాంకు తదితర వివాదాలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. క్షణికావేశాలతో కేసుల్లో ఇరుక్కుని న్యాయస్థానాలకు వచ్చినవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

కాటూరి హాస్పిటల్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలం ఖమ్మంపాడులో బుధవారం కాటూరి మెడికల్ కాలేజ, హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించగా టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక గ్రామాల్లో ఉన్న పేదలకు కాటూరి హాస్పిటల్స్ ఉచిత సేవలు అందించాలని కోరారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో వైద్య సేవలు సక్రమంగా లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి తరుణంలో ఇలాంటి శిబిరాల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని శిబిరాలు నిర్వహించాలని, తమ సహకారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో హాస్పిటల్స్ మేనేజర్ క్రాంతి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పొగాకు వైపు మరల్చిన పరిస్థితులు

- గతేడాది కంటే వెయ్యి ఎకరాల్లో అదనంగా సాగు
- నీటి ఎద్దడి, మిర్చి, పత్తి నష్టాల నేపథ్యంలో రైతుల్లో ఆసక్తి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మురికిపూడిలో బర్లీ పొగాకు నారుమళ్లు

పొగాకు పొలం

మొన్నటి వరకూ తీవ్రమైన సాగునీటి ఎద్దడి... అనంతరం కొద్దిపాటి వర్షాల నేపథ్యంలో పొగాకు బర్లీ సాగుకు వాతావరణం అనువుగా ఉందని రైతులు భావిస్తున్నారు. గతేడాది దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతోపాటు ధరలూ బాగుండడంతో ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు ఈ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. మిర్చి సాగుతో పోలిస్తే పెట్టుబడులు, పనులు తక్కువ కావడంతో సాగు పెరుగుదలకు మరో కారణంగా కనిపిస్తోంది. ప్రతిఏటా మండలంలో 500-800 ఎకరాల్లో పొగాగు సాగవుతుంది. ఈ ఏడాది ఇప్పటికే 800-1100 ఎకరాల్లో సాగైంది. మొత్తంగా 1500-1800 ఎకరాలకు పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది సాగైన పంటకు ప్రస్తుతం క్వింటాళ్ రూ.15-17 వేల వరకూ ఉంది. ఎకరాకు 13-15 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఈ ధరలు, దిగుబడి ప్రకారం కనీసంగా ఎకరాకు రూ.లక్షన్నర వరకూ ఆదాయం రావొచ్చని రైతులు అంచనాతో సాగు చేపడుతున్నారు.

ఎకరా పొగాకు సాగుకు మొక్కల కొనుగోలు రూ.4-7 వేల వరకూ ఉంటుంది. నాటు కూలి రూ.2 వేలు, తొలి దుక్కులు, ఎరువులు రూ.3 వేలు, మధ్యలో కాస్తంత తెగుళ్ల సోకితే ఎరువులు వాడినా చివర్లో కోతకోసి ఎండబెట్టడానికి రూ.5-7 వేల వరకు ఖర్చు ఉంటుంది. మంచుతో పెరిగే ఈ పంట సాగుకు మొత్తంగా ఎకరాలకు రూ.18-25 వేల వరకూ పెట్టుబడి అవుతుంది. కౌలు రూ.ఆరేడు వేల వరకూ ఉంది. మూడు నాలుగు నెలలోల పంట చేతికొస్తుంది. ఇవన్నీ ఆలోచించి ఎక్కువ మంది రైతులు పొగాకు సాగుకు ఆసక్తిగా ఉన్నారు. మండలంలోని బొప్పూడి, మురికిపూడి, కమ్మవారిపాలెంతోపాటు ఇతర గ్రామాల్లోనూ సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయోననే ఆందోళనా రైతుల్లో లేకపోలేదు. మరోవైపు ఐటిసి అనుమతి లేకుండా సాగు చేసిన రైతులు తమ పంటను ఇతర కంపెనీలకు విక్రయించాల్సిన నేపథ్యంలో వారు అప్పుడు ధరలెలా ఇస్తారనే సంశయమూ నెలకొంది.

నీటి ఎద్దడి వల్ల ఇదే నయమనిపించింది

ప్రతి సంవత్సరం 3-5 ఎకరాల్లో పొగాగు సాగుచేసేవాణ్ణి. గతేడాది బర్లీ పోగాకుకు మంచి ధర వచ్చింది. క్వింటాళ్ రూ.18 వేలు పలికింది. ఈ ఏడాది కూడా అంతే ధరలు ఉంటాయని అనుకుంటున్నాం. దీనికితోడు నాటి ఎద్దడి వల్ల పొగాకు సాగే నయమనిపించి 8 ఎకరాల్లో సాగు చేస్తున్నాను.

యోహాను, కౌలురైతు, మురికిపూడి.

జెడ్‌పి పాఠశాల వద్ద మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

10న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి-ఈపూరు

విజయవాడలో 10వ తేదీన జరిగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభకు అందరూ తరలి రావాలని పల్నాడు జిల్లా జెఎసి అధ్యక్షులు వీరాస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఈపూరులో కెజిబివి, జెడ్‌పి, మోడల్ స్కూల్, హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగుల కంటే అదనంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నా ప్రభుత్వం చాలీచాలని జీతాలు ఇస్తోందని, నిత్యావసర వస్తువులు, సరుకుల ధరలు పెరగడంతో జీవనం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్ సోర్సింగ్ విధానం నుండి కాంట్రాక్టు పద్ధతిలోకి మార్పు చేసి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటాలతో సమస్యలు పరిష్కారం అవుతాయని, మహాసభలలో వేలాదిగా పాల్గొని ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్దామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వి.పేరయ్య, ఏపీ మోడల్ స్కూల్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎన్.శివకుమారి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా శిబిరంలో పెన్షనర్లు, అసోసియేషన్ నాయకులు

పయనీర్ యాజమాన్యం మొండివైకిరి వీడాలి

15వ రోజుకు పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పయనీర్ ఆటో మొబైల్స్ యాజమాన్యం మొండి వైకిరి వీడాలని, వారి తీరును ప్రజలు, ప్రజాస్వామ్యక వాదులు అసహ్యాయించుకుంటున్నారని పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జె.లక్ష్మీనారాయణ అన్నారు. పయనీర్ ఆటో మొబైల్స్ షాపు యాజమాన్యం ఆక్రమించిన పెన్షనర్స్ భవనంలోని గదులను ఖాళీ చేయాలనే డిమాండ్‌తో పెన్షనర్లు చేపట్టిన ధర్నా బుధవారం 15వ రోజులు చేరుకుంది. ధర్నా శిబిరంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నమ్మకంగా మాయ మాటలు చెప్పి తమ గదిని లీజుకు తీసుకున్నారని, ఇప్పుడు దాన్ని ఆక్రమించారని మండిపడ్డారు. కార్యాలయం పై గదులకు వెళ్లలేకపోతున్న వృద్ధులమైన తమ పట్ల కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని గదులను ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పెన్షనర్లు చంద్రయ్య, పోతులూరయ్య, ప్రభుదాస్, శృంగారం, వెంకటాద్రి, మురహరిరావు, లియోరాజు, అంతయ్య రామాదేవి, కోటేశ్వరరావు, రామకోటయ్య, డేవిడ్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు జీవీ ఆంజనేయులు క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం తహశీల్దార్ జాన్‌సైదులు పట్ల టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు వ్యవహరించిన తీరు బాధాకరమని, తహశీల్దార్‌కు ఆయన క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన జీవీ ఆంజనేయులు తహశ్శల్దార్‌ను అసభ్య పదజాలంతో మాట్లాడటం బాధాకరమన్నారు. వైసిపి నాయకుల ఓట్లు తొలగించేందుకు టిడిపి నాయకులు దొంగ సంతకాలు చేసి షిఫ్టింగ్‌కు దరఖాస్తు చేశారని ఆరోపించారు. కారుమంచి గ్రామంలో 150 ఓట్లు బదలాయించేందుకు బొల్లా శివ, హనుమంతరావు ప్రయత్నించారని అన్నారు. వైసిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తూ అధికారులపై ప్రతిపక్ష నేతలు దౌర్జన్యం చేస్తున్నారని విమర్శించారు. నూజెండ్ల మండలం గుర్రపునాయుడుపాలెం, టి.అన్నారం, ముతరాజువారిపాలెం, కమ్మవారిపాలెం గ్రామాల్లో టిడిపి దొంగ ఓట్లు గతం నుండి వేస్తున్నారని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో టిడిపి నియోజకవర్గంలో 15 వేల దొంగ ఓట్లు చేర్చుకున్నప్పటికీ ఆ ఓట్లు మాకే వేశారని అన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమం ఒక గారడీ అని, ఆ పార్టీ కార్యకర్తలకు ప్రజలు తమ పాన్ కార్డులు, ఆధార్, ఫోన్ నంబర్లు ఇవ్వవద్దని బ్రహ్మనాయుడు అన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు పిఎస్ ఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు చిన్నబ్బాయి, చుండూరి వెంకటేశ్వర్లు, నక్క నాగిరెడ్డి పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

రైతన్న గుండెల్లో తుపాను

ప్రజాశక్తి-దుగ్గిరాల

అననుకూల పరిస్థితుల్లో రైతులు చేపట్టిన సాగు చేతికొచ్చే సమయంలో తుపాను హెచ్చరికలు రావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రిజర్వాయర్లలో నీళ్లులేక ఖరీఫ్‌లో కళకళ లాడాల్సిన కాలువలు వెలవెలపోయినప్పటికీ రైతులు ఆరుగాలం కష్టపడి ఖరీఫ్ సాగు చేశారు. కష్టం ఫలించి పంట చేతికి అందుతుందని, గత సంవత్సరం దిగుబడి కన్నా ఏమాత్రం తగ్గలేదని, ఎకరాకు 42 నుండి 45 బస్తాలు దిగుబడితో ధర ఆశాజనకంగా ఉందని రైతులు తెలిపారు. 77 కేజీల బస్తా నగదు రూ.1640 వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర 100 కేజీల బస్తా(క్వింటాలు) రూ.2183. మిషన్ కోత కాబట్టి 77 కేజీల బస్తా సగటున రూ. 1650 పలుకుతుంది. కుప్పలు వేసి నూర్పిడి చేసినట్లయితే 77 కేజీల బస్తా రూ.1800 రూపాయలు వరకు ఉండవచ్చునని రైతులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో కోతలు ప్రారంభం కాలేదు. అక్కడక్కడ ముందు వేసిన చేలు మిషన్ ద్వారా కోతలు ప్రారంభించారు. డిసెంబర్ 15 నుండి 20 వరకు పూర్తిస్థాయిలో కోతలు ప్రారంభం అవుతాయని రైతులంటున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 22 వేల ఎకరాల్లో వరి సాగు ఉంది.

ఎగుమతికి సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు

మిషన్ ద్వారా కోత

భయపెడుతున్న తుపాను

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. వాయుగుండం ప్రభావం వలన వర్షాలు కురిసినట్లయితే చేలు పడిపోయే ప్రమాదం ఉన్నది. గింజ తడిసిన సంవత్సరం పొడుగునా రైతులను చేసిన కష్టం వర్షపు నీటిలో కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నది. ప్రస్తుతం మిషన్ల ద్వారా కోతలు ప్రారంభించారు ఒక గంటకు రూ. 2800 నుండి 3000 వసూలు చేస్తున్నారు. పంట సక్రమంగా నిలబడి ఉంటే ఎకరా గంట నుండి రెండు గంటలు కోతకు వస్తుంది. అదే వర్షానికి, గాలికి చేలు ఒరిగినట్లయితే మూడు గంటల నుండి నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉంది . దీనితో ఏమాత్రం వర్షాలు కురిసిన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

రచయిత ఆళ్లకు తెలుగు వెలుగు పురస్కారం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు తెలుగు వెలుగు జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 10న విజయవాడలో నిర్వహించే జాతీయ సాంస్కృతిక సంగీత సాహిత్య నత్య సమ్మేళనం-2023 సభలో ఆళ్లకు ఈ పురస్కారం ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనను సాహితీ బంధువు బిరుదును కూడా ప్రదానం చేసి సత్కరించనున్నట్లు నిర్వాహక సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు, జాతీయ కన్వీనర్లు డాక్టర్ రంగిశెట్టి రమేష్, డాక్టర్ వలబోజు మోహన్ రావు వెల్లడించినట్లు ఆళ్ల తెలిపారు.

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న చలపతి, క్రొమటోగ్రఫీ ప్రతినిధులు

యుకె గ్రేహౌండ్ క్రొమటోగ్రఫీతో చలపతి ఫార్మసీ ఎంఒయు

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కళాశాల పారిశ్రామిక శిక్షణ, సహకార ప్రాజెక్టులు, పారిశ్రామిక సందర్శన , విద్యార్థుల భవిష్యత్ కోసం యుకెలోని గ్రేహౌండ్ క్రోమటోగ్రఫీ అండ్ ఎలైడ్ కెమికల్స్‌తో ఎంఒయు కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. గ్రేహండ్ క్రోమటోగ్రఫీ బిజినెస్ డెవలప్‌మెంట్ ప్రతినిధి విక్టోరియా మెకౌట్ చలపతి ఫార్మసీ కళాశాలతో పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా విక్టోరియా మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనలలో భాగస్వాములు కావాలని, సెమినార్లు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, మీటింగ్స్ అండ్ గెస్ట్ లెక్చరర్స్‌ను పరస్పర ఒప్పందంతో ఏర్పాటు చేయటం, అంతేకాకుండా విద్యార్థుల నైపుణ్యతను బట్టి ప్రతి సంవత్సరం చలపతి కళాశాల నుండి బి.ఫార్మసీ, యం.ఫార్మసీ విద్యార్థులను తమ కంపెనీలో ఉద్యోగార్హత కల్పించనున్నట్లు తెలిపారు. స్వయం ప్రతిపత్తి పొందిన చలపతి ఫార్మసీ కళాశాల ఇప్పటి వరకూ వివిధ ఫార్మా కంపెనీలు, విశ్వ విద్యాలయాలు, కళాశాలతో ఎంఒయు కుదుర్చుకుందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉపాధి అవకాశాలు పొందాలనే లక్ష్యంతో చలపతి ఫార్మసీ కళాశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.

మహిళా సాధికారతపై నేడు సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి :మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా తాడేపల్లి విజ్ఞాన కేంద్రం ఆధ్వరంలో మహిళా సాధికారతపై సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలి పారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సదస్సు ప్రారంభమవుతుందని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రచయిత్రి, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు కె.సత్యవతి, ఎంబివికె బాధ్యులు కె.స్వరూప రాణి, పి.విజయ, తాడేపల్లి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి పాల్గొంటారని తెలిపారు.

ఉద్యోగాల ప్రకటన ఎన్నికల జిమ్మిక్కే

ప్రజాశక్తి-తాడేపల్లి

సిఎం జగన్ సంవత్సరానికి ఆరు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, అందుకు పారిశ్రామిక వేత్తలతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రకటించడం ఎన్నికల జిమ్మిక్కేనని అఖిల భారత ఎన్‌టిఆర్ అభిమాన సంఘాల అధ్యక్షులు పాలెపు రామారావు, నాయకులు అక్కినేని సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగున్నర ఏళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అట్టడుగు అణగారిన వర్గాల్లో పైకి తీసుకొచ్చామని చెప్పడం పచ్చి అబద్ధమని చెప్పారు. పేదల కోసం పెత్తందారులతో పోటీ అని చెబుతున్న జగన్ దేశంలో అత్యంత ధనవంతుడని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని, ఆయన ఏ పేదల కోసం యుద్ధం చేస్తారని ప్రశ్నించారు.

వర్సిటీల నుండి అంతర్జాతీయ స్థాయి క్రికెటర్లు రావాలి

మాజీ క్రికెటర్ అంబటి రాయుడు

ఆచార్య నాగార్జున వర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

యూనివర్సిటీల నుండి అంతర్జాతీయ క్రికెటర్లు రావాలని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. బుధవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సమాజంలో వేళ్లూనుకున్న కులం, మతం, వర్గాలు, ప్రాంతాల సమస్యలను తొలగించే విధంగా నేటి యువత కషి చేయాలని సూచించారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని అన్నారు. అందుకు తగ్గట్లుగానే దేశంలో రాష్ట్రంలో మన ప్రాంతాల్లో ఉన్న అసమానతలను తొలగించాలని సూచించారు. సమాజం ముందుకు పోవాలంటే మార్పు సహజమని అన్నారు. దీనికి మనమందరం తమ వంతు తోడ్పాటును అందించాలని సూచించారు. తద్వారా భావితరాల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో వైఫల్యాలు సహజమని వైఫల్యం నుంచి విజయం వైపు అడుగులు వేసి దానిని సాధించేదే జీవితమని పేర్కొన్నారు. ఇందుకు తన జీవితమే ఒక ఉదా హరణగా విద్యా ర్థులతో పేర్కొన్నారు. అత్యున్నత స్థాయి క్రికెట్ ఆడిన తాను క్రికెట్ కు విరామం ప్రకటించి ప్రజాసేవకు ముందుకు వచ్చానని, తాను ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహ వంతులైన యువతను క్రీడల వైపు నడిపించేందుకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే సమాజ అభివద్ధిలో కేవలం సేవల ద్వారా భాగస్వాములు కావటం కంటే రాజకీయాల ద్వారా కూడా అభివద్ధి సాధించవచనే ఆలోచన తనకు వచ్చిందన్నారు. తనకు జన్మనిచ్చిన గుంటూరు జిల్లా కూడా అదే విధంగా అభివృద్ధిలో దూసుకుపోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. వీసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సెలబ్రిటీలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివద్ధితో పాటు దేశానికి సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పి వరప్రసాద్ మూర్తి, రిజిస్టర్ ప్రొఫెసర్ బి కరుణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి సిద్దయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వర్సిటీలోని క్రీడా కళాశాలలో ఇండోర్ స్టేడియం, ఓపెన్ ఆడిటోరియం, సింథటిక్ ట్రాక్, యోగా సెంటర్, వ్యాయామశాల, వెయిట్ లిఫ్టింగ్ ప్రాంగణాన్ని సందర్శిం చారు. అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.

వర్సిటీలో మొక్క నాటుతున్న రాయుడు

అంబటి రాయుడిని సన్మానిస్తున్న విసి తదితరులు

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

పర్డ్యూ యూనివర్సిటీ ఎపిక్స్ కార్యక్రమానికి ఎంపికైన వివిఐటి

ప్రజాశక్తి - తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరు అమెరికాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన పర్డ్యూ యూనివర్సిటీలో నిర్వహించే ఎపిక్స్ కార్యక్రమానికి ఎంపికైంది. కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ పర్డ్యూ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విలియం వోక్స్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారని, అలాగే కళాశాల అధ్యాపక బందంతోను పలు అంశాలపై చర్చించారన్నారు. అనంతరం ఆయన వివిఐటిలో ఎపిక్స్ కార్యక్రమం నిర్వహిణకు సంసిద్ధత వెల్లడించారని చెప్పారు. సాంకేతికతను అందిపుచ్చుకొని అనేకమైన సవాళ్లను ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దటమే ఎపిక్స్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. వి వి ఐ టి విద్యార్థులు, పర్డ్యూ యూనివర్సిటీ విద్యార్థులు కలిసి పర్యావరణం, మానవ సేవలు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి డిజైన్ థింకింగ్ రూపొందిస్తారన్నారు. కార్యక్రమ నిర్వహణకు ఎంపికైన పది విశ్వవిద్యాలయాలలో వివిఐటి ఒకటి కావటం విశేషమని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్ళపల్లి శ్రీకృష్ణ, అకడమిక్ డీన్ డాక్టర్ కె గిరిబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ విలియం వోక్స్ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా

ప్రజాశక్తి- మేడికొండూరు

ప్రతి విద్యార్థి, తన జీవితం ఎల్లప్పుడూ అభివృద్ధి దిశగా సాగాలంటే సద్గుణాలు కలిగి ఉండాలని యూనివర్సల్ ఇంజనీరింగ్ కాలేజీ ఫౌండర్ డాక్టర్ బిషప్ గాలి బాలి అన్నారు. మేడికొండూరు మండల పరిధిలోని యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్, స్వయం ప్రతిపత్తి హోదా కల్పిస్తున్నట్లు న్యూఢిల్లీలోని యూజీసీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన యాన్యువల్ డే, క్రిస్టల్ జూబ్లీ ఇయర్, అటానమస్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ఫౌండర్ బిషప్ డాక్టర్ గాలి బాలి, కళాశాల చైర్మన్ గుంటూరు మేత్రాసనం పీఠాధిపతులు బిషప్ చిన్న బత్తిని భాగ్యయ్య జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నాబత్తుని భాగ్యయ్య మాట్లాడుతూ యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా లభించడం వలన స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కోర్సులను, సొంత పాఠ్య ప్రణాళికను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, డిగ్రీలను ప్రధానం చేయవచ్చన్నారు. ఈ హోదా ఐదు సంవత్సరాల పాటు లభించిందని తెలిపారు. ఈ హోదాతో బహుళజాతి కంపెనీలు విస్తృతంగా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ఫాదర్ ఎం ఫాతిమా మర్రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటానమస్ పర్మిషన్ పత్రాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల చైర్మన్ చిన్నా బత్తిని భాగ్య, ఫౌండర్ గాలి బాలి

కొలిచిన భూముల వివరాలపై గ్రామసభ

ప్రజాశక్తి-నాదెండ్ల

వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష రీ సర్వే పనుల్లో భాగంగా మంగళవారం మండలంలోని సాతులూరు సచివాలయం వద్ద రీ సర్వేలో కొలిచిన భూముల వివరాలపై గ్రామసభ నిర్వహించారు. సంబంధిత పత్రాలను రైతులకు అందజేశారు. రీ సర్వే ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. 9:2 ప్రకారం రైతుల,భూమి యజమానుల విస్తీర్ణం చదివి విని పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు డిప్యూటీ తహశీల్దార్ అనురాధ సర్వేయర్ శ్రీనివాసరావు ఆర్ ఐ రమీజా, సర్వేయర్లు , రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

శనగ పైరును పరిశీలిస్తున్న ఏవో రామారావు

శనగ, మిరప పొలాల పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా తెగుళ్ల నుండి పంటలను కాపాడుకోవచ్చని ఏవో ఆర్ రామారావు అన్నారు. మండలంలోని కొండాయపాలెం గ్రామంలో సాగు చేసిన శనగ పంటలను పరిశీలించారు .శనగ రైతులతో పంట రక్షణకు తీసుకుంటున్న జాగ్రత్త చర్యలపై మాట్లాడారు. అనంతరం మిరప పొలాలను పరిశీలించి ముడత తెగులు నివారణకు కాన్ఫిడర్,అసిటామి ప్రైడ్, రీసెంట్ మందులను పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఆయనతో పాటు సర్పంచ్ వెంకట్రావు,ఏఎస్ఓ నాగ శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్ ఉన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నరస రావు పేట అనన్య హాస్పి టల్ అధినేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ అన్నారు. నకరికల్లు మండలం జిల్లాపేట తండాలో తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు. జిల్లాపేట తండాలో ఇంతవరకు ఏ హాస్పిటల్ వారు వైద్య శిబిరాలు నిర్వహించలేదని, అనన్య హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంపై తండా వాసులు హర్షం వ్యక్తం చేసినట్లు చెప్పారు. శిబిరంలో బిపి , షుగర్, థైరాయిడ్, విష జ్వరాలు, నెమ్ము, ఉబ్బసం, ఆయాసం, గుం డెకు సంబంధించిన ఇతర సాధారణ వ్యాధులకు 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ, డాక్టర్ సింగరాజు విద్యులు వివరించారు. తండా సర్పంచ్ రామావత్ శివా నాయక్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయ డం సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ విద్యను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశావత్ స్వామి నాయక్, తండా పెద్దలు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌తో పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న డీఈఓ కె.శామ్యూల్

ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వ హించే జాతీయ ఉపకార పరీక్ష (ఎన్.ఎం. ఎం.ఎస్) డిసెంబర్ 3న జరుగుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి బుధవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ హాల్ ట ి ె స ట ్ల న ు www.bse.ap.gov.in వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. డిసెంబర్ 3న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ లకు డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు రేపు ఉదయం (అనగా శుక్రవారం) 10 గంటలకు శిక్షణ కార్యక్రమం డిఇఓ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ ఉపకార పరీక్షకు గత ఏడాది 8వ తరగతి చదివే విద్యార్థులు 3404 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా ఈ విద్యా సంవత్సరంలో 3004 మంది విద్యార్థులు దరఖాస్తు చేసు కున్నట్లు తెలిపారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూత నందించేందుకు ఈ పరీక్ష నిర్వ హిస్తారన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ చాటి ఎంపికైన వారికి ఇంటర్ వరకు ఏడాదికి రూ 12 వేలు ఆర్థిక సాయం అందుకుంటారన్నారు. ఈ పరీక్ష ద్వారా దేశ వ్యాప్తంగా లక్ష మంది విద్యార్థులను ఎంపిక చేయగా ఆంధ్ర రాష్ట్రం నుండి 4078 మందిని స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలన్నారు.

సంతగుడిపాడులో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా పనులు

ప్రజాశక్తి-రొంపిచర్ల

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మండలంలోని సంతగుడిపాడులో 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా కోసం రూ. 90 లక్షలతో బుధవారం పనులు ప్రారంభించారు. గ్రామంలో మొత్తం 90 లక్ష రూపాయలతో 11 కె.వి నూతన లైన్ 4 కెఎం, 50 కెఎం, మేరకు ఎల్‌టి లైన్, 300 నూతన విద్యుత్ స్తంభాలు 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులను గ్రామ పెద్ద లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్య క్రమంలో భాగంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందించిన వివరాలు తెలిపే డిస్ ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ గ్రామంలో రూ.30 కోట్లతో అభివృద్ధి,సంక్షేమం ప్రజలకు అందజేశామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య, వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో వినూత్న సంస్కర ణలను చేపట్టామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రం లోనే అమలవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖాధి కారులు డిఈ, ఏడీలు, ఏఈలు, మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల రామకృష్ణ, సర్పంచ్ ఉయ్యాల సీతమ్మ పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో మానవ హక్కులపై అవగాహన సదస్సు ..

హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చట్టాల పట్ల అవగాహనతోనే హక్కు ల పరిరక్షణ సాధ్యమౌతుందని హ్యూ మన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డు పాటి దాసు తెలిపారు. హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు అడపా అశోక్ అధ్యక్షతన స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ హాలులో బుధవారం మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులకు అనేక హక్కులను కల్పిం చిందని, ఆయా హక్కులపై ప్రాధమిక అవగాహన కలిగి ఉండాలని వివ రించారు. చైతన్యవంతమైన సమాజం ఉన్నప్పుడే హక్కుల పరిరక్షణ సాధ్యమౌతుందన్నారు. పౌరహక్కులను హరించి వేస్తు న్నారని, వీటిని సంఘటితంగా ప్రశ్నించాలని అన్నారు. చట్టాలపై అవగాహన లేకపోవడంతో అనేక విధాలుగా మోస పోతున్నారని చెప్పారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు 1986లోనే తీ సుకువచ్చిన ప్రత్యేక చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వం 2019 లో వినియోగదారుల వివా దాల పరిష్కార కమిషన్ పేరుతో కొత్త చట్టాన్ని రూపొందించిందని, వినియోగదారులకు అతి తక్కువ ఖర్చుతో సత్వర న్యాయం అందించ డమే ఈ చట్టం ముఖ్యఉద్దేశమని, కానీ దీనిపై అవగాహన లేకపోవడంతో న్యాయం పొందలేకపోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన బాలల హక్కులు, మహిళ చట్టాలు, వినియోగదారుల చట్టం త దితర చట్టాలపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, చిలకలూ రిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.రాధాకృష్ణ, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, వైసిపి నాయకులు నాయుడు వాసు, గుంజి వీరాంజనేయులు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురికొండ మల్లిబాబు, ఏవైఏఎఫ్ పల్నాడు జిల్లా ఇన్‌చార్జి షేక్ సుబాని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ దరియావలి, సీనియర్ పాత్రికేయులు షేక్ జబ్బార్, సంస్థ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ మంచు కిరణ్ కుమార్,ఏపీ అధ్యక్షురాలు షేక్ సిద్దంబి, ప్రోగ్రాం కన్వీనర్ షేక్ రజియా తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు జరుగు తుందని చైర్మన్ షేక్ ర ఫాని బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సమా వేశానికి కౌన్సిలర్ సభ్యులందరూ హాజరు కావాలని కోరారు. అజెండాలోని 46 అంశాలపై చర్చించి ఆమోదిం చాల్సి ఉంటుందని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో సరోజినీ దేవి

'ఉజ్వల యోజన'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ సరోజినీదేవి కోరారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వారం రోజులుగా పట్టణ పరిధి లోని పలు గ్రామాలలో పర్యటించి కేంద్ర ప్రభుత్వ రాయితీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపిడిఒ మాట్లాడుతూ ఇప్పటివరకు గ్యాస్ మంజూరు కానీ ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళలు ఈ పథకానికి అర్హులవుతారు అన్నారు. అర్జీదారులు బ్యాంకు పాస్ బుక్, ఎస్సీ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు వార్షిక ఆదాయం సర్టిఫికెట్లను పొందుపరచాల్సి ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిడిపిఓ లీలావతి, ఫరీద్ గ్యాస్ ఏజెన్సీ సభ్యులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజ్వల ప్రాజెక్టు సీనియర్ మేనేజర్ బలరామకృష్ణ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరం అని, దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ప్రజ్వల ప్రాజెక్టు సీనియర్ మేనేజర్ బలరామకృష్ణ అన్నారు.బుధవారం విజయపురిసౌత్ లోని ఏపిఆర్ జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. బలరామకృష్ణ మాట్లాడుతూ మనుషులను అపహరించి వేర్వేరు ప్రాంతాల్లో విక్రయించడం నేరమని, మానవ అక్రమ రవాణాను ఆరికట్టడం మనందరి బాధ్యత అన్నారు. పిల్లలు, మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడే వారిపై తీసుకునే చర్యలపై వివరించారు. డ్రగ్స్, ఆయు ధాల అక్రమ రవాణా ఎంత నేరమో మానవ అక్రమ రవాణా అంతే నేరం అన్నారు. యువత ఇంట ర్నెట్, మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురవు తున్నా రన్నారు. అలాంటి ఉచ్చులో పడకుండా ప్రజలను అప్ర మత్తం చేయాలన్నారు.మహిళా సంఘాల సభ్యులు అవ గాహన కార్యక్రమాలతో వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజిని, ప్రజ్వల, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ,శ్రావ్య వతి ,శివ, అనిల్ పాల్గొన్నారు.

ఓటరు అక్షరాస్యతను పెంపొందించాలి

ప్రజాశక్తి-కారంపూడి

ఓటరు విద్య, ఓటరు అక్షరాస్యత పెంపొందించుకోవడంపై అవగాహన కల్పించాలని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎన్నికల శాఖ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయం నుండి సిష్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ ర్యాలీ కార్యక్రమమును నిర్వహించారు. మార్పులు, చేర్పులు ఉంటే డిసెంబర్ రెండవ తేదీ నుండి మూడవ తేదీ వరకు సంబంధిత బూతు స్థాయి అధికారులను సంప్రదించి అర్జీ దాఖలు చేసుకోవాలని చెప్పారు. ర్యాలీలో మండల స్పెషల్ ఆఫీసర్ జి. జోసఫ్ ఈ ఓ పి ఆర్ డి సత్య ప్రసాద్, డిప్యూటీ తహ శీల్దార్ కీర్తి సుధా స్రవంతి పాల్గొన్నారు.

గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బుల్లా రాజారావు

చర్మకారుల సమస్యలపై గవర్నర్ కు వినతి

ప్రజాశక్తి మంగళగిరి

విజయవాడ రాజ్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను బుధవారం రాష్ట్ర చర్మకార సేవా సంఘం అధ్యక్షులు బుల్లా రాజారావు కలిసి రాష్ట్రంలో చర్మకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. లిడ్ క్యాప్ సంస్థకు రూ. 128 కోట్ల గ్రాంట్ ఇవ్వాలని, లిడ్ క్యాప్ లో 300 మందికి ఉద్యోగాలు ఇవ్వాలని, మంగళగిరి నియోజకవర్గంలోని డప్పు కళాకారులకు, చర్మకారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున రుణాలు ప్రభుత్వం నుండి మం జూరు చేయించాలని తదితర సమస్యలను ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో సంఘం కార్యదర్శి డి. నాగయ్య, సంఘం నాయకులు వై.సుశీల, జి .సౌజన్య, కె.రాణి ఉన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నందివెలుగు గ్రామంలో రూ 3.5 కోట్ల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ ఉపకేంద్రం నంది వెలుగు గ్రామ పరిసరప్రాంత ప్రజలకు వెలుగు నింపు తుందని ఎమ్మెల్యే శివకుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సౌజన్యంతో నూతనంగా నెలకొల్పిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందివెలుగు పరిసరప్రాంత విద్యుత్ విని యోగదారులకు శాశ్వత పరిష్కారం లభించిందని అన్నారు. స్థానికంగా ఏర్పడిన చిన్న పరిశ్రమలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం నందివెలుగు సర్పంచ్ దూళిపాళ్ల వెంకట నాగ నరేంద్ర కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి ధర్మరాజుల చెన్నకేశవులు, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఆపరేషన్స్) వివి చిరంజీవి, గుంటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(కన్‌స్ట్రక్షన్) ఎం.శ్రీనివాసరావు, తెనాలి అర్బన్ డిఇఇ బి. అశోక్ కుమార్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు, గ్రామ సేవకులు

పిల్లి ఏసు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-కొల్లిపర

కొల్లిపర మండల గ్రామ సేవకుల సంఘం గౌరవాధ్యక్షులు పిల్లి ఏసు బుధవారం మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై.నేతాజీ , సిఐటియు జిల్లా నాయకులు భావనారాయణ, సిఐ టియు మండల నాయకులు కోటా చంద్రశేఖర్, తహ శీల్దార్ నాంచారయ్య, ఆర్ఐ శ్రీనివాసరావు, గ్రామ సేవ కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జాల రమేష్ కొరకంటి సంగయ్య, గ్రామ సేవకుల సంఘం మండల అధ్యక్షులు అయ్యర్పాల్, తెనాలి సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్ సుధాకర్, సత్యవతి, సుజాత సీతయ్య పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏసు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. గత 45 సంవత్సరాలుగా గ్రామ సేవకునిగా పనిచేసి వివిధ పదవులు పొందిన ఏసు సేవలను పలువురు కొనియాడారు.

గుంటూరు ఛానల్‌కు నిధుల విడుదలకు వినతి

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన అఖిలపక్ష గుంటూరు ఛానల్ సాధన సమితి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు ఛానల్‌కు వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని కోరుతూ అఖిలపక్ష గుంటూరు ఛానల్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేసి నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని కలెక్టర్ ని కోరారు. ఓ చిన్న ప్రాజెక్టు కోసం 80 సంవత్సరాలుగా ఆ ప్రాంత ప్రజానీకం ఆందోళన చేయటం దేశంలో ఎక్కడా లేదన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 15 తర్వాత అవార్డు పాస్ చేసి భూసేకరణ కోసం నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గుంటూరు ఛానల్‌కి నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని చెప్పినట్లు కలెక్టర్ చెప్పారు. రైతుల కోరిన విధంగా నిపుణుల కమిటీ వేసి వాళ్ళ సందేహాలను కూడా తీర్చామన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో అఖిలపక్ష గుంటూరు ఛానల్ సాధన సమితి నాయకులు పాశం రామారావు, నరిశెట్టి ఆచార్యులు, కుర్రా హరి బాబు, కంచుమాటి అజయ్ కుమార్, కాకుమాను నాగేశ్వరరావు, ఈమని అప్పారావు, బైర గాని శ్రీనివాసరావు, బొల్లేపల్లి లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్ష

ప్రజాశక్తి-పెదనందిపాడు

మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచిలి శివాజీ

గుంటూరు ఛానల్ పొదిగింపునకు నిధులు కేటాయించాలని కోరుతూ పెదనందిపాడులో నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్ష బుధవారంతో 10వ రోజుకు చేరుకుంది. బుధవారం నిరసన దీక్షను మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచిలి శివాజీ ప్రారంభించారు, వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఈ ప్రాంత ప్రజలు గుంటూరు ఛానల్ పొడగింపును కోరుకుంటున్నారని, ముఖ్యమంత్రులు హామీలు ఇచ్చిన ఇంతవరకు అమలులోకి రాలేదన్నారు, నీరు ఉంటేనే అభివద్ధి సాధ్యమవుతుందని, నీటి కోసం రైతులు, ప్రజలు పోరాడాల్సి రావటం ప్రభుత్వాలకు సిగ్గుచేటు అన్నారు, వెంటనే గుంటూరు ఛానల్ పొడిగింపునకు అవసరమైన నిధులను మంజూరు చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ నిరసన దీక్షలో నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన రావు, నాయకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి, ముద్దన రాఘవయ్య, దాసరి శేషగిరిరావు, కొల్లా రామన్, ముద్దన నగరాజకుమారి, ఈదర భ్రమరాంబ, కొల్లా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

15 న ఎఫ్ఆర్‌టిఐ ఆరో వార్షికోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఫోరమ్ ఫర్ ఆర్టీఐ 6 వ వార్షికోత్సవాలు కర్నూలు సిటీలో డిసెంబర్ 14, 15 తేదీలలో జరుపనున్నట్లు జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ప్రకటించారు. బుధవారం మంగళగిరి లోని రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయం లో గౌరవ కమిషనర్ లను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.

తొలుత చీఫ్ కమిషనర్ షేక్ మహబూబ్ బాషా, కమిషనర్ లు కాకర్ల చెన్నారెడ్డి, ఉల్చాల హరి ప్రసాద్ రెడ్డిలను వారి వారి చాంబర్లలో కర్నూలు జిల్లా నూతన కమిటీతో కలిసి భేటీ అయ్యారు. ఆర్టీఐ పై అవగాహన కల్పించటం సదస్సులు, ఆర్టీఐ పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాపై చర్చించారు. 19(8),20(2) ప్రకారం పిఐఒలకు జరిమానాలు విధించాలని చంద్రమోహన్ కోరారు. ఆర్టీఐ పరిరక్షణ కోసం తాము కృషి చేస్తామని కమిషనర్లు స్పష్టం చేశారు. అనంతరం చెన్నారెడ్డి, హరి ప్రసాద్ రెడ్డిలతో పాటు చంద్రమోహన్‌ను నూతన కమిటీ సన్మానించింది. కార్యక్రమంలో జిల్లా నూతన అధ్యక్షులు పెద్దయల్లప్ప, కార్యదర్శి బొగ్గుల తిక్కన, సురేష్,జమ్మన్న పాల్గొన్నారు.

హరి ప్రసాద్ రెడ్డి, చంద్రమోహన్, చెన్నారెడ్డిలను సన్మానిస్తున్న కర్నూలు జిల్లా నూతన కమిట

మాట్లాడుతున్న చేబ్రోలు తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ

ఓటర్ నమోదు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల సౌకర్యాలు (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ఫెసిలిటేషన్) కార్యక్రమ నిర్వహణలో భాగముగా బుధవారం ఎస్ఎన్‌జి జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ చెప్పారు కళాశాలలో నూతన ఓటర్ల నమోదు, యువత ఓటరుగా పాల్గొనేందుకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన లేదా నిండనున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని యువతకు సూచించారు. డిసెంబర్ 9 వరకు యువ కులను నూతన ఓటరులుగా నమోదు చేసుకునే ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మండల వ్యాప్తంగా డిసె ంబర్ 30 వ తేదీ వరకు నూతనంగా ఓటర్లుగా నమోదైన యువతను ఓటరుగా పాల్గొనే విషయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో ప్రిన్సిపల్ సుచరిత, ఎపిఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని తహశీల్దార్, సహాయ ఎలక్ట్రోరల్ అధికారి కె.రవిబాబు చెప్పారు. స్థానిక బోస్ రోడ్డు లోని నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాలలో ఓటర్ నమోదు, ఓటు హక్కు వినియోగం, ఈవీఎంలను ఉపయోగించే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. నెహ్రూ నికేతన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి అధ్యక్షత వహించారు.

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

ప్రతి పౌరుడు 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఓటు నమోదు తప్పనిసరి కలిగి ఉండాలని తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ అన్నారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోల్ ప్రొసీడింగ్స్ పార్టీఫికేషన కార్యక్రమం పై అవగాహన చేపట్టి ఓటు హక్కు విశిష్టతను వివరించారు.

రేషన్ సరుకులను సక్రమంగా అందించాలి

ప్రజాశక్తి-పెదనందిపాడు

జిపిఎస్ అనుసంధానంతో గ్రామ వాలంటీర్ల సహకారంతో రేషన్ సరుకులను ఇంటింటికి ఎండియు ఆపరేటర్లు, రేషన్ డీలర్లు సక్రమంగా అందజేయాలని పెదనందిపాడు తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభాని ఆదేశించారు. బుధవారం మండల తహ శీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఎమ్‌డియు ఆపరేటర్లు, రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులను అభినందిస్తున్న డి.మురళి కాంత్

సత్తా చాటిన నెహ్రూ నికేతన్ విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్ రోడ్ లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కుంగ్ ఫూ లో జాతీయస్థాయిలో సత్తా చాటారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి బుధవారం పాఠశాలలో వెల్లడించిన వివరాల ప్రకారం న్యూ మంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఇటీవల నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి కుంగ్ ఫు, కరాటే, ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ 2023 ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 10 విభాగంలో డి రుత్విక్ బంగారు పథకాన్ని, ఆర్.నవీన్ సంతోష్ రజిత పథకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే అండర్-11 విభాగంలో కె వి ఎస్ మోనిక అక్షర కాంస్య పతకాన్ని, అండర్ 14 విభాగంలో కె.జోషిత కాంస్య పథకాన్ని సొంతం చేసుకున్నారు. నిర్వాహకులు పంపిన మెడల్స్, ప్రశంస పత్రాలను విద్యార్థులకు అందించిన మురళీకాంత్ అభినందించారు.

లబ్ధిదారులకు తోపుడు బండ్లు అందజేస్తున్న టిడిపి నాయకులు

తైవాన్ బ్యాటరీ పంపులు, తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఇప్పటం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్ శెట్టి పిచ్చయ్య సంయుక్త సహకారంతో బుధవారం ఎం టి ఎం సి పరిధిలోని ఇప్పటంలో రైతులకు 25 తైవాన్ బ్యాటరీ పంపులు, చిరు వ్యాపారులకు 2 తోపుడు బండ్లు,రిక్షా కార్మికునికి రిక్షా బండిని తెలుగుదేశం నాయకులు అందజేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ అధికారంలో లేక పోయినప్పటికీ నారా లోకేష్ మంగళ గిరిలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండల అధ్య క్షులు అమరా సుబ్బారావు, మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ జనసేన ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్,మంగళగిరి నియో జకవర్గ టిడిపి పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, తాడేపల్లి మండల జనసేన ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి శ్రీధర్,తాడేపల్లి మండల జనసేన యువజన విభాగం అధ్య క్షులు తిరుమలశెట్టి నరసింహారావు, ఇప్పటం గ్రామ , ఇప్ప టం జనసేన అధ్యక్షులు సాధు కొండలరావు, టీడీపి నాయ కులు జెముడుగాని రత్తయ్యగౌడ్,పఠాన్ జానీ ఖాన్ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో 'పల్లెకు పోదాం'

ప్రజాశక్తి-దుగ్గిరాల

జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు కోసం దుగ్గిరాలలో 38 కోట్ల 31, 78, 124 రూపాయలు వెచ్చించినటు సర్పంచ్ బాణావతి ఖుషి భాయ్ తెలిపారు. స్థానిక సచివాలయంలో బుధవారం ఇంచార్జి ఎంపిడిఒ డి.వీరయ్య అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. అంతకు ముందు గ్రామంలో అమలు జరిపిన సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రారంభించారు.

ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాసాంత తనిఖీలలో భాగంగా బుధవారం మధ్యాహ్నం గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తనిఖీ చేసారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.చంద్రశేఖరరావు, గుంటూరు పశ్చిమ మండల తహాశీల్దార్ సాంబశివరావు, ఎలక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు ఆదినారాయణ మూర్తి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహించాలి : డిఇఒ

కెఎల్‌యులో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, గుంటూరు జిల్లా విద్యా శాఖ, కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను బుధ వారం వడ్డేశ్వరం లోని కెఎల్ యు వర్సిటీలో ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిధిగా గుంటూరు జిల్లా విద్యా శాఖ అధికారి పి శైలజ, వర్సిటీ విసి డాక్టర్ పార్థసారధి వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఒ శైలజ మాట్లాడుతూ బాలల సైన్స్ కాంగ్రెస్ పిల్లల్లో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పిల్లలను పరిశోధనల పట్ల ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. హేతుబద్ధమైన శాస్త్రీయ అన్వేషణ సంస్కృతిని పిల్లలకు అలవాటు చేయడానికి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విసి పార్థసారధి వర్మ మాట్లాడుతు ప్రాజెక్టుల తయారీలో శాస్త్రీయ అంశాల పరిశీలన, సమాచార సేకరణ, ప్రయోగాలు, సమస్యల పరిష్కార మార్గాలు, అవగాహన, సజనాత్మకత, వినూత్న ఆలోచనలు కలిగిన ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయబడతాయని అన్నారు. కార్యక్రమంలో ప్రోఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలనలో విసి పార్థసారధివర్మ, డిఇఒ శైలజ తదితరులు

అవగాహన ర్యాలీలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

ఆర్‌విఆర్‌లో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : ప్రగతిలో స్త్రీపాత్ర కీలకమని, సమాజంలో మహిళలకు సరైన గౌరవం కల్పించినప్పుడే అన్ని రంగాల్లో వృద్ధి సాధించగలరని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతర్జాయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళా సాధికారతకు విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. మహిళా భద్రతకు, రక్షణకు ప్రభుత్వాలు అనేక కఠిన చట్టాలు తీసుకొచ్చాయని, స్త్రీల పట్ల వివక్షత విడనాడిప్పుడే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినులు తమకు ఎటువంటి సమస్య ఎదురైనా మనోస్థైర్యంతో పోరాడాలని, మహిళలు ఇంటికే పరిమితం అనే కొన్ని మూఢ విశ్వాసాలను విడనాడేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఇంటర్నరల్ కంప్లైంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ జి.సుధావాణి, కో కన్వీనర్ డాక్టర్ రాధారాణి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిగా లీలావతి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్ : జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిగా లీలావతి నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర హైకోర్టు బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. గుంటూరు రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న లీలావతిని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిగా నియమించారు. బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి దాకా డిఎల్ఎస్ఎ సెక్రెటరీగా పనిచేసిన చంద్రమౌళేశ్వరి పదోన్నతిపై పిఠాపురం అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

జిల్లా జైలును తనిఖీ చేసిన డిఎల్ఎస్ఎ సెక్రెటరీ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి బుధవారం జిల్లా కారాగారాన్ని, జిల్లా కారాగారంలో ఉన్న లీగల్ సర్వీసెస్ క్లినిక్‌ను సందర్శించారు. ఉచిత న్యాయ సహాయానికి అర్హులైన ఖైదీలు అర్జీ పెట్టుకుంటే వారికి ఉచిత న్యాయ సహాయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందజేస్తుందని తెలియ చేశారు. తర్వాత వంటశాలను పరిశీలించి ఖైదీలకు అందే ఆహారాన్ని చూసి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జైలు సూపరింటెండెంట్, ఇతర అధికారులకు ఖైదీల బాగోగుల గురించి తగు సూచనలు తెలియచేశారు.కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఐ.మధుబాబు , ఇతర జైలు అధికారులు, ఖైదీలు పాల్గొన్నారు.

ఆటో నగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించిన సిఎం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహకాలు అందించటంతో పాటు, ఆటోనగర్ల అభివృద్ధికి, ఎంఎస్‌ఎంఈ సెజ్ ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించి 9 పరిశ్రమలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలలో భాగంగా గుంటూరు ఆటోనగర్‌లో ఎంఎస్ఈ - సిడిపి ప్రాజెక్టు ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావుతో కలసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పనుల ప్రారంభోత్సవ శిలఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు ఆటోనగర్ లో ఎంఎస్ఈ - సీడీపీ ప్రాజెక్టు ద్వారా రూ. 3 కోట్ల, 8 లక్షల, 21వేలతో నిర్మించిన 1.30 కిమీ సీసీరోడ్లు, క్రాస్‌డ్రైన్లు, రూ. 2 కోట్ల, 36 లక్షల, 96వేలతో ఏర్పాటు చేసిన 220 వీధి దీపాలను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజరు వి.గోపికృష్ణ, డిప్యూటీ జోనల్ మేనేజర్లు దీవెన్, దొరబాబు, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, పరిశ్రమల శాఖ ఏడీ రామకష్ణ , కార్పొరేటర్ పఠాన్ రిహానా , ఆటోనగర్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ అండ్ మాన్యుఫాక్చర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

19, 20 తేదీల్లో ఎంటిఎంసి బాలోత్సవం

బ్రోచర్‌ను ఆవిష్కరించిన డిఇఒ శైలజ, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం డిసెంబర్ 19, 20 తేదీల్లో మంగళగిరి సమీపంలోని యర్రబాలెం డాన్‌బాస్కో హైస్కూల్లో జరుగుతున్న మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం (రెండో పిల్లల పండుగ) బ్రోచర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, బాలోత్సవం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మొత్తం 42 రకాల అకడమిక్, కల్చరల్ పోటీలు బాలోత్సవంలో నిర్వహిస్తుందని తెలిపారు. మంగళగిరి, తాడేలపల్లి, దుగ్గిరాల, తుళ్లూరు, రాజదాని గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులు ఈ పండుగలో పాల్గొనాలని కోరారు. ఉరుకుల పరుగుల జీవితంలో పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను గుర్తించే తీరిక లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి సమాజంలో నెలకొని ఉందన్నారు. ఇంటా బయటా ఆహ్లాదం వెల్లివిరిసేది చిన్నారులతోనేని చెప్పారు. ఒక పక్క బాలల ప్రతిబాపాటవాలు, శక్తి సామర్థ్యాలు పెరుగుతన్నాయని, కొత్త రకం ఆటలు, సినిమాలు, సాంస్కృతిక రూపాలు సైతం సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ టివిల ద్వారా పిల్లలకు అందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మరోవైపు ఆట పాటలు, వ్యాయామం శారీరక శ్రమ తగ్గిపోతున్నాయిన ఆందోళన వ్యక్తం చేశారు. పుస్తకాల కుస్తీ, పాఠాల బట్టీ, హోంవర్క్ యుద్ధం ఇదే బడి పిల్లల జీవితంగా మారిందని చెప్పారు. పెద్ద వారికీ, సాటి వారికి సహాయం చేయాలనే భావన కొరవడుతుందన్నారు. కుటుంబంలో పిల్లలు ఎన్ని నేర్చుకున్నా వాటిని ప్రదర్శించేందుకు సరైన వేదికలు, వేడుకలు ఉండట్లేదన్నారు. పెద్దవారు పిల్లలకు కేటాయించే సమయం లేక, కథలు, కబుర్ల ద్వారా ధైర్యం, శౌర్యం, సేవా గుణం గురించి వినే అవకాశం తగ్గిపోతున్నా యన్నారు. మంగళగిరి, తాడేపల్లి బాలోత్సవం గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, అధ్యక్షులు వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ బాలోత్సవం విజయవంతానికి ఇప్పటికే 150 పాఠశాలలకు బ్రోచర్లు అందచేశామని చెప్పారు. రెండ్రోజులపాటు జరిగే ఈ పిల్లల పండుగకు సుమారు 4వేల మంది పిల్లలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యడ్ల బాలకృష్ణ, కార్యదర్శి ప్రగడా రాజశేఖర్, పి.శ్రీలక్ష్మి, జె.శేషయ్య, కోశాధికారి గాదే సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అనధికార వెంచర్ల తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థ నుండి అనుమతులు తీసుకోకుండా జిఎంసి పరిధిలో ఏర్పాటు చేసే వెంచర్లు, లేఅవుట్స్ ని తొలగిస్తామని, ప్రజలు కూడా అనుమతి పొందిన వెంచర్లలోనే స్థలాలు కొనుగోలు చేయడం ద్వారా భవిష్యత్‌లో సమస్యలు రాకుండా ఉంటాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం నగర పరిధిలోని ఏటుకూరు, లాల్‌పురం, డొంకరోడ్, నల్లపాడు ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్రైవేట్ వెంచర్ల హద్దురాళ్లు, మార్కింగ్, రోడ్లను డిసిపి కోటయ్య ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళికాధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడా అనధికార లే అవుట్ ఉండడానికి వీలులేదని, ప్రభుత్వ నిర్దేశిత చెక్‌లిస్ట్ మేరకు దరఖాస్తు చేసే లేఅవుట్స్‌కి వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అనధికార లేఅవుట్స్‌ని తొలగించడానికి సచివాలయాల వారీగా పట్టణ ప్రణాళికాధికారులు యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారన్నారు. అనధికార లేఅవుట్స్ తొలగించడం, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వెంచర్ల నిర్వాహకులు కూడా జిఎంసి నుండి అనుమతుల మంజూరు సులభతరం చేసినందున అనధికార లేఅవుట్స్ ఏర్పాటు చేసి సమస్యలకు గురికావద్దని హితవు పలికారు. పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించిన వెంచర్ల యజమానులకు వెంటనే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపామన్నారు.కార్యక్రమంలో ఏసిపిలు అజయ్ కుమార్, మురళి, టిపిఎస్ లు సువర్ణ కుమార్, లక్ష్మణ స్వామి, రిజ్వాన, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

హద్దురాళ్లు తొలగిస్తున్న జిఎంసి సిబ్బంది

మల్లె మొగ్గల గొడుగు పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ప్రముఖ రచయిత కవి ఎండ్లూరి సుధాకర్ రచించిన మల్లె మొక్కల కొడుకు పుస్తకం మాదిగల జీవితానికి ప్రతిబింబమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య ఒకసారి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సిపిఎం హాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్. లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవి బి. విల్సన్ అధ్యక్షతన మల్లె మొక్కల కొడుకు పుస్తకాన్ని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ మల్లె మొక్కల కొడుకు పుస్తకంలో మాదిగల సంస్కృతి ఎంత గొప్పదో వర్ణించారనీ తెలిపారు. కుల వృత్తులు అంతరించి నవజీవన సమాజం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సభకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత ఎండ్లూరి మానస మాట్లాడుతూ మా నాన్న ఇల్లూరు సుధాకర్ భౌతికంగా మాకు దూరమైనా ఆయనా రచనల్లో తెలుగు వారందరికీ గుర్తుండి పోతారని అన్నారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వి నయ్ కుమార్, జయసుధ, కవి ఎస్ఎం సుభాని పాల్గొన్నారు.